సాక్షి
తిరుపతి
శుక్రవారం । 11 । జూలై । 2025



పారిశుద్ధ్యలోపంపై డీపీఓ ఆగ్రహం

రేణిగుంటలో నెలకొన్న పారిశుద్ధ్యలోపంపై డీపీఓ సుశీలాదేవి పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. - 8లో



విద్యార్థుల ఆస్తకిని ప్రోత్సహించాలి

విద్యార్థులు ఆసక్తి చూపే రంగాల్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. - 8లో



నలుగురు 'ఎర్ర' స్మగ్లర్లు అరెస్ట్

నలుగురు ఎర్ర చందనం స్మగ్లర్లను అరెస్టు చేసి దుంగలు, మూడు బైక్‌లను టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. - 8లో

న్యూస్‌రీల్

మాజీ మంత్రి పెద్దిరెడ్డి అయ్యప్ప మాలధారణ



అయ్యప్ప మాల ధారణ స్వీకరిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం అయ్యప్ప మాల ధారణ చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన పెద్దిరెడ్డి పుష్కరిణిలో స్నానం అనంతరం ఆలయంలో అర్చకుల చేత అయ్యప్ప మాల ధారణ స్వీకరించారు. అనంతరం ఆలయంలో శ్రీకపిలేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి సిటీ : స్థానిక అలిపిరి, జూపార్క్ రోడ్డులోని ఉదయమానిక్యం మహాత్మా జ్యోతి బాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రేష్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 90007 83185 నంబర్ నందు సంప్రదించాలని సూచించారు.

మహిళల అభివృద్ధికి ప్రోత్సాహకం



వర్క్‌షాపులో పాల్గొన్న అతిథులు, అధికారులు

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో పీఎం ఉషా స్కీంలో భాగంగా గురువారం జెండర్ ఇంక్లూజీవ్ ఎంపవర్‌మెంట్ ఇనిషియేటీవ్ అనే అంశంపై కళాశాలల ప్రిన్సిపల్స్‌కు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్ రావు, రుసా కాలేజియేట్ ఎడ్యుకేషన్ అండ్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ భరత్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళా సాధికారత, జీవనోపాధి పెంపొందించడమే రుసా లక్ష్యమని, అందుకోసం మహిళలను ప్రోత్సహించేందుకు అనేక రకాల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వీసీ ప్రొఫెసర్ ఉమ మాట్లాడుతూ.. పీఎం ఉష ద్వారా రూ.100 కోట్లు మహిళా యూనివర్సిటీకి రావడం చాలా సంతోషమని, ఇన్‌స్టిట్యూషనల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా పరిసర ప్రాంత మహిళల అవసరాలకు తగిన విధంగా శిక్షణ ఇచ్చి సాధికారిత వైపు ప్రోత్సహించడం అవసరమన్నారు. కార్యక్రమంలో కేరళ ఏఎస్‌ఏపీ సీఎండీ డాక్టర్ ఉష, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ తులసి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని పలు కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

పీటీఎంలో ప్రొటోకాల్ రగడ

చిట్టమూరు : ప్రభుత్వ పాఠశాల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో మండలంలోని ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో తెలుగు తమ్ముళ్ల మధ్య ప్రొటోకాల్ వివాదం చోటు చేసుకుంది. సమావేశంలో పని చేసే ఉపాధ్యాయుడు ముందుగా స్కూల్ కమిటీ చైర్మన్‌ను స్టేజీ మీదకు పిలవకుండా టీడీపీ నేతలను పిలిచారని ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పాఠశాలకు రంగుల వేసేందుకు ఉపాధ్యాయులు గ్రామంలో కూటమి నాయకుల వద్ద చందాలు వసూలు చేసి రంగులు వేయించారు. దాతలను ముందుగా స్టేజ్ పైకి పిలిచారని, ప్రొటోకాల్ పాటించలేదని మరో వర్గానికి చెందిన కూటమి నేతలు ఉపాధ్యాయులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఉపాధ్యాయులు కూటమి నేతలకు క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమనిగింది. చిట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మండల విద్యాశాఖ అధికారి టీవీ కృష్ణయ్య ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్‌డే నిర్వహించారు.

రైతులను దండుపాళెం బ్యాచ్‌గా చిత్రీకరణపై ఆగ్రహం

- విలువలు పాటించకుండా కర్షకులపై వ్యతిరేక కథనాలు
- కూటమి సర్కార్‌కు తొత్తుగా మారిన పచ్చమీడియా
- మండిపడుతున్న అన్నదాతలు



పుడమి పుత్రుడిపై పచ్చపాతమా?

పది మందికి పట్టెడన్నం పెట్టేవాడు పుడమి పుత్రుడు. అలాంటి మట్టి మనిషి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయాడు. మామిడి కొనేవారు లేక.. అమ్ముకోలేక.. పంట దిగుబడి ఏమి చేయాలో దిక్కుతోచక.. సాగు కోసం చేసిన అప్పులు తీర్చే దారిలేక.. కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియక.. నెలరోజులుగా మగ్గిపోతున్నాడు కర్షకుడు. ఆ పరిస్థితిని తెలుసుకున్న ప్రతిపక్ష నేత అన్నదాతల కష్టాలు విని, వారిని ఓదార్చి, వారికి అండగా నిలవాలని బంగారుపాళెంలో పర్యటించారు. ఆ పర్యటనను పచ్చ మీడియా బంగారుపాళెంలో దండుపాళెం అంటూ వక్రీకరిస్తూ కథనాలు ప్రచురించింది. దీనిపై రైతులు మండిపడుతున్నారు. దేశానికి వెన్నెముఖ అయిన అన్నదాతలు.. ఆ పచ్చమీడియాకు హత్యలు, చోరీలు, దోపిడీలు చేసే దొంగల్లా కనిపిస్తున్నారా?.. ఏమిటీ రాతలు.. కర్షకులపై ఎందుకంత కడుపుమంట అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమంజసం కాదు.. మంచి పద్ధతి అంతకన్నా కాదు. ఇది వారికి శ్రేయస్సు కాదని హితవు పలుకుతున్నారు.

– తిరుపతి అర్బన్

రైతులను అవమానించడం దారుణం



బంగారుపాళెం సమావేశానికి వెళ్లిన వారు రైతులు కాదు.. దండుపాళెం బ్యాచ్ అంటూ ఓ పత్రికలో వార్త చూశా. ఓ రైతుగా మనసులో చాలా బాధేసింది. పదిమందికి అన్నం పెట్టే రైతులంటే అందరికీ చులకన అయినట్టుంది. అన్నీ తెలిసి, బాగా చదువుకున్న వారే ఇలాంటి రాతలు రాయడం మంచిది కాదు. ఆ స్థానంలో మామిడి రైతే కాదు ఏ రైతున్నా ఒక్కటే కదా? ఎవరిపైనో కోపాన్ని రైతులపై చూపడం భావ్యం కాదు.

– గోవిందురెడ్డి, రైతు, బేరుపల్లి

రైతు బాధలు తెలిసినోళ్లు అలా రాయరు



పంటకు ధర లేక, సాగుకు పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. మామిడికాయలను కొనేవారు లేక చెట్లలో మాగి రాలుతుంటే రైతుల అండగా నిలిచేందుకు జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళెం వచ్చారు. ఈ కార్యక్రమానికి రైతులు వెళ్లారు. కానీ ఓ పత్రికలో అక్కడికి వచ్చిన వారు రైతులు కాదు.. దండుపాళెం బ్యాచ్ అని రాయడం చాలా బాధాకరం. ఓ మాట రాసేముందు ఆలోచించుకోవాలి. ఈ రాతలతో రైతుల మనోభావాలు దెబ్బతిన్నాయి.

– రెడ్డెప్పరెడ్డి, రైతు, టీఎస్ అగ్రహారం

ప్రతి పక్షనేత వచ్చాక కేంద్రానికి లేఖ ఏమిటో?



మామిడికి నెలరోజులుగా గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. వారిని ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించిన తరువాత వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు కేంద్రానికి లేఖ రాయడం ఏమిటో తెలియడం లేదు. ఓ పత్రికలో రైతులను దండుపాళెం బ్యాచ్‌గా చిత్రీకరించడం సరికాదు. వారి కష్టాలను ఆ పత్రికలు గుర్తించాల్సి ఉంది. వారికి అండగా ఉండాలే తప్ప, వారికి వ్యతిరేకంగా కథనాలు రాయడం మంచిది కాదు.

– అత్తిరాల సురేష్, రైతు, అంజూరు, కేవీబీపురం మండలం

సర్కార్‌కు రైతులంటే చులకన



కూటమి సర్కార్‌కు రైతులంటే చులకనగా ఉంది. దాంతోనే వారి సమస్యలను అసలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు గతంలో వ్యవసాయం దండగా అన్న మహానుభావుడు. ఈ నేపథ్యంలోనే గిట్టుబాటు ధరలు లేక మామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నా, వారిని పట్టించుకోవడం లేదు. ప్రతిపక్ష నేత కర్షకులను పరామర్శించడం ఎంతో నేరంగా భావిస్తున్నారు. దానికితోడు చంద్రబాబుకు అనుకూలంగా ఉన్న మీడియా రైతులను దండుపాళెం బ్యాచ్‌గా చిత్రీకరిస్తూ కథనాలు రాయడం మరింత దారుణంగా భావిస్తున్నాం. పత్రికలు ప్రజల పక్షాన పనిచేయాల్సి ఉందే తప్ప.. కూటమి సర్కార్ వైపు కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాం.

– బాలయ్య, రైతు, వాకాడు మండలం

అది మంచి పద్ధతి కాదు



చంద్రబాబుకు అనుకూలంగా ఉన్న పత్రికలో దండుపాళ్యం బ్యాచ్ దాడులంటూ రైతులకు వ్యతిరేకంగా కథనాలు రాయడాన్ని తప్పుపడుతున్నాం. పత్రికలంటే ఎంతో గౌరవం ఉంది. ఒక వేళ రాజకీయంగా మీకు అనుకూలంగా ఉన్న నాయకుడిపై మంచి కథనాలు రాసినా ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అయితే రైతులకు వ్యతిరేకంగా దండుపాళ్యం బ్యాచ్ అంటూ కథనం ఇవ్వడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదు.

– సుబ్రమణ్యం, రైతు, జంగాలపల్లి, వెంకటగిరి రూరల్ మండలం

మంచి చెడులతో సంబంధం లేదు



చంద్రబాబుకు అనుకూలంగా ఉన్న పత్రికలకు మంచి చెడులతో సంబంధం లేదు. రైతులు, పేదోడు అనే భావన లేదు. ఒకటే మార్గం చంద్రబాబు ఏమీ చేసినా అదే కరెక్ట్‌గా భావిస్తున్నారు. ఆయనపై ఒక కథనం చెడుగా ఇప్పటి వరకు ఆ పత్రికల్లో రాలేదు. అంటే సీఎం చంద్రబాబు వంద శాతం మంచే చేస్తున్నారా? ప్రతి పక్షనేతపై ఒక్క మంచి కథనం ఇప్పటివరకు ఇవ్వలేదు. చివరికి దండుపాళ్యం బ్యాచ్ అంటూ రైతులకు వ్యతిరేకంగా కథనాలు ఇవ్వడం ఎంత వరకు న్యాయమో తెలియడం లేదు.

– గుర్రం నాగిరెడ్డి, రైతు, ఆర్‌సీ పురం

దండుపాళెం బ్యాచ్‌తో పోల్చడం ఎంటీ ?



రైతులను ఎల్లో మీడియా దండుపాళెం బ్యాచ్‌తో పోల్చడం ఏమిటో తెలియడం లేదు. ఎంతో దారుణంగా కథనాలు రాస్తున్నారు. చంద్రబాబును బతికించడానికే ఆ పత్రికలు పనిచేస్తున్నాయి. మామిడి రైతులు కష్టాల్లో ఉంటే వారిని పరామర్శించడానికి వచ్చిన వారిపై విషాన్ని చిమ్మడం ఎందుకో అర్థం కావడం లేదు. పత్రిక విలువలు పూర్తిగా దిగజార్చి కథనాలు రాస్తున్నాయి. రైతులకు వ్యతిరేకంగా వార్తలు రాయడం మరింత దారుణంగా భావిస్తున్నాం.

– తిరుమల రెడ్డి, రైతు, కారూరు, సూళ్లూరుపేట నియోజకవర్గం

ఎంతవరకు న్యాయమో వారికే తెలియాలి



బీజేపీ కూటమి సర్కార్‌లో భాగమైనప్పుడు, టీడీపీకి చెందిన ఇద్దరు ఎంపీలు కేంద్రంలో మంత్రులుగా ఉన్నారు. వారుతో కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక నిధులు తెచ్చి, మామిడి రైతులను ఆదుకోవాల్సి ఉంది. అంతే తప్ప వ్యవసాయశాఖా మంత్రిని కేంద్రానికి లేఖ రాయమని చెప్పడం విడ్డూరంగా ఉంది. మరోవైపు పచ్చపత్రికలు రైతులకు వ్యతిరేకంగా దండుపాళెం బ్యాచ్ దాడులు అంటూ కథనాలు రాయడం ఎంత వరకు న్యాయమో వారికే తెలియాల్సి ఉంది.

– అశోక్, రైతు, వరదయ్యపాళెం

పత్రికలు రైతుల పక్షాన నిలబడాలి



ఏ పత్రిక అయినా ప్రభుత్వం వైపు కాకుండా ప్రజల పక్షాన పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా అన్నం పెట్టే రైతు దేశానికే వెన్నుముకలాంటి వాడు. ఈ క్రమంలో రైతులకు అండగా ఉండాలే తప్ప చంద్రబాబుకు అండగా ఉంటూ రైతులను దండుపాళ్యం బ్యాచ్‌గా చిత్రీకరించడం సరికాదు. ప్రజలు అన్నీ విషయాలను గమనిస్తున్నారు. సరైన సమయంలో చక్కటి బుద్ధి చెప్పడం ఖాయం.

– వేణునాయుడు, రైతు, కమ్మపల్లి, దక్కిలి మండలం

పీజీ ఆన్‌లైన్ కోర్సులను రద్దు చేయాలి

తిరుపతి సిటీ : పీజీ విద్యలో ఆన్‌లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఎస్వీయూ వీసీ అప్పారావును కలసి వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆష మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో ఫీజులు పెంచడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు ఉన్నత విద్యాధికారులు పీజీ విద్యార్థులను తాము చదివే చదువుతో సంబంధం లేని నాలుగు రకాల ఆన్‌లైన్ కోర్సులు స్వయం యాప్‌లో ఎంపిక చేసుకుని, ఒక్కొక్క కోర్సుకు రూ.1000 చొప్పున నాలుగు సబ్జెక్టులకు రూ.4000 ఫీజు చెల్లించాలంటూ చెప్పడం దారుణమన్నారు. ఆన్‌లైన్ కోర్సులో మార్కులు తక్కువ వచ్చి సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయితే యథావిధిగా ఫీజు చెల్లించి పరీక్షలు రాయాలని, అటెండెన్స్ తప్పనిసరి అని, ఈ కోర్సులు పూర్తి చేయకపోతే మొత్తంగా పీజీ కోర్సు ఫెయిల్ అయినట్టేనని విద్యార్థులను ఉన్నత విద్యామండలి వేధింపులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న 3220 అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా, ల్యాబ్‌లు, నాణ్యమైన విద్య అందించకపోవడం వంటి సమస్యలను పరిష్కరించకుండా ఆన్‌లైన్ కోర్సులలో ప్రతిపాదించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసయ్య, గీత, పీడీఎస్ఓ నాయకులు స్రవంతి, దేవేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి నేతలు

'సుఖీభవ'కు ఈకేవైసీ గండం

- ఈనెల 17న పథకం నిధుల విడుదల
- 1,45,360 మంది రైతులే అర్హులు
- గత వైఎస్సార్‌సీపీలో 1,80,763కి రైతు భరోసా
- అన్నదాత సుఖీభవపై కలెక్టర్ సమీక్ష

తిరుపతి అర్బన్ : అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేలు చొప్పున రైతుల ఖాతాలో ఈనెల 17న ప్రభుత్వం నగదు జమ జేస్తుందని కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ల కొరతతో ఈకేవైసీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. అయితే ఈకేవైసీ బూచిగా చూపించి సుఖీభవ పథకాన్ని గండికొట్టే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. అర్హులైన రైతులు ఈనెల 20 తేదీ లోపు వారి పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ఈకేవైసీతోపాటు వేలి ముద్ర వేయాల్సి ఉందని అధికారులు స్పష్టం చేశారు.

గత వైఎస్సార్‌సీపీ సర్కార్‌లో

రైతులు రబీ, ఖరీఫ్ సీజన్లలో సేద్యం చేసుకోవడానికి గత వైఎస్సార్‌సీపీ సర్కార్ ఐదేళ్లపాటు (2019–24) వరుసగా క్రమం తప్పకుండా జిల్లాలో 8,73,146 మంది రైతులకు రూ.663.07 కోట్లు వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా అందించారు. తాజాగా లెక్కల ప్రకారం పలువురు రెతు కుటుంబాలకు చెందిన అన్నదమ్ములు వివాహాలై విడిపోయిన నేపథ్యంలో జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకానికి 2.50 లక్షల మందికి పైగాఅర్హులుగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సర్కార్ 1,45,360 మంది రైతులు అర్హులుగా గుర్తించినట్లు చెబుతున్నారు. మొత్తంగా లక్ష మంది రైతులకు సుఖీభవ పథకానికి దూరం కానున్నారని చర్చసాగుతోంది.

కలెక్టర్ సమీక్ష....

అన్నదాత సుఖీభవ పథకంపై కలెక్టర్ వెంకటేశ్వర్ సమీక్షించారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో పాటు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావుతో కలసి టెలీకాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. ప్రధానంగా ఈ నెల 17న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ చేస్తారని చెప్పారు. అయితే ఈ నెల 13లోపు వెబ్‌సైట్‌లో పెండింగ్‌లో ఉన్న రైతుల వివరాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వెబ్‌ల్యాండ్ ఆధారంగా చూస్తే 2.5 లక్షల మంది రైతుల ఖాతాలకు సంబంధించి 1.51 లక్షల మంది రైతుల ఖాతాలు మాత్రమే ఈకేవైసీ పూర్తి కావడంతో అప్రూవల్ అయ్యాయని పేర్కొన్నారు. ప్రధానంగా ఓజిలి మండలంలో 4 వేలు, పెళ్లకూరు మండలంలో 3966, తొట్టంబేడు 3061, దక్కిలి 3253, సూళ్లూరుపేట 2975, వాకాడు 2279, వెంకటగిరి 2500 మంది రైతులు మిగిలిన మండలాల్లోనే 59 వేల మంది రైతులవి పెండింగ్ ఉన్నాయని స్పష్టం చేశారు. మరోవైపు కౌలు రైతులకు సంబంధించి సీసీఆర్‌సీ కార్డు 10 వేలు జారీ చేయాల్సి ఉండగా కేవలం 4500 మందికి మాత్రమే ఇప్పటి వరకు ఇవ్వడంపై మండిపడ్డారు. ఆర్డీవోలు,తహశీల్దార్లు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల విలీనంపై నిరసన

- పేరెంట్స్– టీచర్స్ సమావేశంలోనే తల్లిదండ్రుల ఆవేదన

నాయుడుపేట టౌన్ : చంద్రబాబు నాయుడు కాలనీ పాఠశాల విలీనం రద్దు చేస్తామని ఎంఈవో చెబితేనే తిరిగి 1, 2 తరగతుల పిల్లలను పాఠశాలకు పంపుతున్నామని ఇప్పటి వరకు సమస్యను పట్టించుకోలేదని కాలనీ వాసులు పాఠశాల వద్ద గురువారం జరిగిన తల్లిదండ్రుల సమావేశం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు స్పందించకపోతే మళ్లీ 1, 2 తరగతుల విద్యార్థులను పాఠశాలకు పంపకుండా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడి పాఠశాలకు చెందిన 3,4,5 తరగతులకు చెందిన 30 మందికి పైగా విద్యార్థులను తుమ్మూరు పాఠశాలలో విలీనం చేసినా అక్కడికి వెళ్లడం లేదు. పాఠశాలను చంద్రబాబు కాలనీలోనే యథావిధిగా ఉంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



చంద్రబాబు కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశం

పాఠశాల విలీనం రద్దు చేయాలి

చంద్రబాబు నాయుడు కాలనీలో 3,4,5 తరగతులకు చదివే విద్యార్థులు సుమారు 30 మందికి పైగా విలీనం అయిన పాఠశాలకు వెళ్లడం లేదు. దీనిపై ఉన్నతాధికారులు ఇప్పటి వరకు స్పందించలేదు. చంద్రబాబు కాలనీ నుంచి ప్రమాదకరంగా ఉండే రైలు పట్టాలు, జాతీయ రహదారి దాటుకుని తుమ్మూరు పాఠశాలకు ఎట్టి పరిస్థితిలో విద్యార్థులను పంపలేమని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి చంద్రబాబు కాలనీ పాఠశాల విలీనం రద్దు చేయాలి.

– నిర్మల, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్, చంద్రబాబు నాయుడు కాలనీ



మొక్కుబడిగా సమావేశాలు

- పీటీఎంపై ఆసక్తి చూపని తల్లిదండ్రులు
- విలీనమైన పాఠశాలల్లో సమావేశాలు రద్దు



తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తిరుపతి ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం తలపెట్టిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు మొక్కుబడిగా సాగాయి. ఈ సమావేశానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపలేదు. అనుకున్న షెడ్యూలు ప్రకారం సాయంత్రం వరకు నిర్వహించాల్సిన వీటికి తల్లిదండ్రులు అధిక శాతం హాజరుకాక పోవడంతో చాలా వాటిలో మధ్యాహ్నానికే సమావేశాలను ముగించేశారు. ప్రభుత్వం సూచించిన షెడ్యూలు మేర ఈ సమావేశాలను నిర్వహించలేకపోయారు. ఈ కార్యక్రమాల ఫొటోలు, వీడియోలను లీప్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని చెప్పినా యాప్ సర్వర్ పనిచేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. తల్లిదండ్రుల పెద్ద సంఖ్యలో గైర్హాజరవ్వడంతో ప్రోగ్రెస్ కార్డులు, మొక్కలను పంపిణీ చేసి మమ అనిపించేశారు. హాజరైన తల్లిదండ్రులతో ఆటలపోటీలు నిర్వహించి మధ్యాహ్నానికే సమావేశాలను పూర్తి చేశారు. ఇదిలా ఉండగా కేవీబీపురం మండలంలోని బంగారమ్మ కండ్రిగ, గురుకులకండ్రిగ, అనంత పద్మనాభపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను మరో పాఠశాలలకు విలీనం చేయడంపై తల్లిదండ్రులు అభ్యంతరం తెలపడంతో సమావేశాలను వాయిదా వేశారు.

స్విమ్స్‌లో యూజీ కోర్సులకు నోటిఫికేషన్

తిరుపతి తుడా : స్విమ్స్ యూనివర్సిటీలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి పలు యూజీ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బీబట్ల ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ 110 సీట్లు, బ్యాచులర్ ఆఫ్ ఫిజియోథెరపీలో 55, బీఎస్సీ అలైడ్ హెల్త్‌సైన్స్ పారా మెడికల్‌లో 86 సీట్లు (ఇందులో 10 స్పెషాలిటీస్) ఉన్నాయని తెలిపారు. ఇంటర్‌లో బైపీసీ పూర్తి చేసి ఏపీఈఏపీసెట్–2025లో మెరిట్ సాధించిన విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు స్విమ్స్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

మధ్యవర్తిత్వంపై ముగిసిన శిక్షణ



ప్రసంగిస్తున్న ఉమ్మడి జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి భారతి

తిరుపతి లీగల్ : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 48 మంది న్యాయవాదులు, సంఘ సేవకులకు మధ్యవర్తిత్వం, ఇతర అంశాలపై గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా న్యాయ సేవా సంస్థ, మధ్యవర్తిత్వ కేంద్రం ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్లో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి భారతి ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఢిల్లీకి చెందిన న్యాయవాది, సీనియర్ ట్రైనర్ అనూజ సక్సేన, మధ్యప్రదేశ్‌కు చెందిన న్యాయవాది, సంఘ సేవకురాలు నీనా కరే మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి భారతి ఇద్దరు న్యాయవాదులను సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని న్యాయవాదులు, సంఘ సేవకులు పాల్గొన్నారు.

20న ఐఐటీ 7వ స్నాతకోత్సవం

ఏర్పేడు:ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీలో ఈనెల 20వ తేదీన 7వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కేఎన్ సత్యనారాయణ తెలిపారు. ఈ ఏడాది బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ పూర్తి చేసిన 417 మంది విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో పట్టాలను అందించనున్నారు. ముఖ్య అతిథిగా కాగ్నిజెంట్ కో ఫౌండర్ లక్ష్మీనారాయణన్, జేఎస్‌డబ్ల్యూ ఎండీ సజ్జన్ జిందాల్ హాజరై విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిషేధిత వస్తువులపై 191 కేసులు

తిరుపతి క్రైమ్ : జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన నిషేధిత వస్తువుల స్పెషల్ డ్రైవ్‌లో గురువారం రాత్రి వరకు 191 కేసులు నమోదు అయినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. స్కూళ్లు, కాలేజీలు తదితర ప్రాంతాలలో నిషేధిత వస్తువులైన గుట్కాలు, సిగరెట్లు విక్రయించిన వారిపై 200 రూపాయల చొప్పున జరిమానాలు విధిస్తున్నామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఇకపై నిరంతరం జరుగుతుందని పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా అనుబంధ విభాగాల్లో పలువురిని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వివరాలను ప్రకటించింది. మహిళ విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా చిత్తూరుకు చెందిన హరీషారెడ్డి, జీడీనెల్లూరు నుంచి జ్ఞానమ్మ, పూతలపట్టు నుంచి భారతిమధుకుమార్, తిరుపతి నుంచి నైనూరు మధుబాల, చంద్రగిరి నుంచి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా పుంగనూరు నుంచి జయసుధ, తిరుపతి నుంచి మునీశ్వరి, కుప్పం నుంచి కాంతమ్మ, కార్యదర్శులుగా పుంగనూరు నుంచి ప్రతిభ భారతి, శ్రీలత, జీడీనెల్లూరు నుంచి అనితరెడ్డి, చిత్తూరు నుంచి భాగ్యలక్ష్మి, తిరుపతి నుంచి షర్మిల, రెడ్డిరాణి, ఈసీ మెంబర్లుగా పలమనేరు నుంచి గౌరమ్మ, జమీలా, చిత్తూరు నుంచి కవిత, సత్యవేడు నుంచి కవిత, వెంకటమ్మ, శ్రీకాళహస్తి నుంచి వేలూరు జయశ్రీ,, నగరి నుంచి మంజుల రెడ్డి, సత్యవేడు నుంచి దీప, చంద్రగిరి నుంచి గౌతమి, దీపశ్రీ, తిరుపతి నుంచి కవితమ్మ, పుంగనూరు నుంచి ఉష, జీడీనెల్లూరు నుంచి నీలమ్మ, కుప్పం నుంచి అశ్వినీ, పూతలపట్టు నుంచి లీలజ, దీప్తిరెడ్డి, లతను నియమించారు.

అంగన్‌వాడీ

అంగన్‌వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా చంద్రగిరి నుంచి హసీన, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి చిత్తూరు పుష్పలతయాదవ్, జీడీనెల్లూరు నుంచి రమాదేవి, మీనాకుమారి, శ్రీకాళహస్తి నుంచి దేవిక, కార్యదర్శులుగా తిరుపతి నుంచి మునిలక్ష్మి, పద్మ, జీడీనెల్లూరు నుంచి అరుణ, శ్రీకాళహస్తి నుంచి వనజ, రమా, పూతలపట్టు నుంచి భారతి, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి మస్తానమ్మ, రాణెమ్మ, చిత్తూరు నుంచి శాంతి, భారతి, షకీరా, చంద్రగిరి నుంచి బాలసర్వసతి, లక్ష్మి, ఇంద్ర, జీడీనెల్లూరు నుంచి సుమతి, కుప్పం నుంచి నాగమ్మ, మాధవి, వరలక్ష్మి, సత్యవేడు నుంచి స్వప్న నియమితులయ్యారు.

బీసీసెల్

బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నగరి నుంచి పరంధామయాదవ్, తిరుపతి నుంచి బీ.అరుణ్‌యాదవ్, పుంగనూరు నుంచి వెంకటరమణ, కుప్పం నుంచి రాజా, ప్రధాన కార్యదర్శులుగా చిత్తూరు నుంచి నవీన్‌యాదవ్, నగరి నుంచి భాస్కర్‌యాదవ్, పుంగనూరు నుంచి ఎస్.నరసింహులు, జీడీనెల్లూరు నుంచి వేణుబోయుడు, తిరుపతి నుంచి దామోదారం, పూతలపట్టు నుంచి యోగమూర్తి, కుప్పం నుంచి రమేష్, చంద్రగిరి నుంచి రాజేష్, తిరుపతి నుంచి టీ.మహేష్, కార్యదర్శులుగా చిత్తూరు నుంచి చంద్ర, నగరి నుంచి కార్తికేయన్, పలమనేరు నుంచి ప్రకాష్, పుంగనూరు నుంచి వెంకట్‌రెడ్డి, వెంకటేష్, జయచంద్ర, జీడీనెల్లూరు నుంచి విజ్వేల్‌రెడ్డి, మునిరాజా, వై.మురళీయాదవ్ ఉన్నారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా జీడీనెల్లూరుకు చెందిన యేసురత్నం, తిరుపతి నుంచి రాజేశ్వరి, చంద్రగిరి నుంచి ఉమాపతి, కార్యదర్శులుగా జీడీనెల్లూరు నుంచి ఆశీర్వాదం, నగరి నుంచి రవి, తిరుపతి నుంచి ఎస్.మురళీ, సత్యవేడు నుంచి మాణిక్యం, జేమ్స్, పుంగనూరు నుంచి శ్రీరాములు, చిత్తూరు నుంచి దీనదయాలన్, కుప్పం నుంచి శ్రీరాములు, చంద్రగిరి నుంచి ఎస్.జి.జాన్‌ను నియమించారు.

కల్చరల్ విభాగం

జిల్లా ఉపాధ్యక్షుడుగా తిరుపతి నుంచి కే.కేశవులు, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి ఎ.రాఘవనాయుడు, జీడీనెల్లూరు నుంచి దామోదర్, చిత్తూరు నుంచి బిందు, నగరి నుంచి మురళీరెడ్డి, చంద్రగిరి నుంచి గురుశంకర్, కార్యదర్శులుగా తిరుపతి నుంచి కృపావతి, జీడీనెల్లూరు నుంచి మోహన్, చిత్తూరు నుంచి సల్మా, పలమనేరు నుంచి శ్రీనివాసులు, నగరి నుంచి నారాయణరెడ్డి, కుప్పం నుంచి జయప్రకాష్, ఈసీ మెంబర్లుగా నగరి నుంచి షణ్ముగం, సుబ్రమణ్యం, జీడీనెల్లూరు నుంచి శేషాద్రి, పలమనేరు నుంచి మునిరాజు, చంద్రగిరి నుంచి ఓ.బాలరామ్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, ఈశ్వరయ్య, కుప్పం నుంచి రామ్మూర్తిజోని, వెంకటేష్, సత్యవేడు నుంచి సూరిబాబురెడ్డి, పళనిలు ఉన్నారు.

బూత్‌కమిటీ

ఉపాధ్యక్షులుగా రాంగణేష్(చిత్తూరు)ఎస్.యోగంజనేయరెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా శివాజీ (జీడీనెల్లూరు), యువన్(చిత్తూరు), ఎస్.హరిప్రసాద్‌రెడ్డి(తిరుపతి). రామకృష్ణంరాజు(నగరి), ప్రకాష్(శ్రీకాళహస్తి), కార్యదర్శులుగా మణి(పలమనేరు), లోకేష్‌రెడ్డి(జీడీనెల్లూరు), మురళీకృష్ణనాయుడు (నగరి), కే.ధనంజయులు(తిరుపతి), రామకృష్ణ(కుప్పం) గుణశేఖర్‌రెడ్డి(చంద్రగిరి), మధుమోహన్‌రెడ్డి (శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా రెడ్డప్ప, సాయికుమార్, నీల, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, రవి, ప్రకాష్, అజయ్‌కుమార్, షేక్ గఫూర్, దయాకర్, భూపతిలు ఉన్నారు.

ఎంప్లాయీస్, పెన్షనర్ల విభాగం

ప్రధాన కార్యదర్శులుగా డీ.నారాయణరెడ్డి (తిరుపతి), దొరస్వామి (జీడీనెల్లూరు), కార్యదర్శులుగా కనికిరెడ్డి (తిరుపతి), సింగరం (నగరి), అపంరాజు (జీడీనెల్లూరు), బాలరామిరెడ్డి (తిరుపతి), ఈసీ మెంబర్‌గడా నీలకంఠం (తిరుపతి)లు ఉన్నారు.

గ్రీవెన్స్ విభాగం కమిటీ

జిల్లా ఉపాధ్యక్షుడిగా గంగప్ప(కుప్పం), ప్రధాన కార్యదర్శులుగా గిరిధర్‌రెడ్డి (జీడీనెల్లూరు), దశరథరెడ్డి(నగరి), విజయ్‌భాస్కర్‌రెడ్డి(పుంగనూరు), ఎం.నాగేశ్వరరావు(తిరుపతి),కార్యదర్శులుగా దేవరాజులు(పలమనేరు), జగదీష్‌రెడ్డి(జీడీనెల్లూరు), కుమార్‌రెడ్డి, గురువయ్య (నగరి), కుమార్‌నాయుడు(పుంగనూరు), పీ.దుర్గా, మనోహర్‌రెడ్డి(తిరుపతి), మణి(కుప్పం)ఈసీ 19 మందిని ఎంపిక చేశారు.

ఇంటలెక్చువల్

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా మోహన్(జీడీనెల్లూరు), చెంగాల్‌రాజు(తిరుపతి), వెంకట్‌రెడ్డి(చంద్రగిరి), కార్యదర్శులుగా అరవింద్(చిత్తూరు), పెరిస్వామిరెడ్డి(జీడీనెల్లూరు), వీరభద్ర(పలమనేరు), రామకృష్ణ(పుంగనూరు), ఫరీద్‌సాహెబ్(తిరుపతి), మనోహర్‌రెడ్డి(కుప్పం), వజ్రవేలు(సత్యవేడు), ఈసీ మెంబర్లుగా 12 మందిని ఎంపిక చేశారు.

ఐటీవిభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(చిత్తూరు), లతీష్‌రెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మీదీపక్‌వేమూరి, నిశాంత్ కసిరెడ్డి(తిరుపతి), శంకర్‌రెడ్డి(పుంగనూరు), శివకుమార్‌రెడ్డి(శ్రీకాళహస్తి), ప్రకాష్‌రెడ్డి(నగరి), కార్యదర్శులుగా రెడ్డిసాయి(చిత్తూరు), వెంకటసాయిచంద్(తిరుపతి), లోకేష్‌రెడ్డి వేపంజేరి(జీడీనెల్లూరు), పవన్ కుమార్(శ్రీకాళహస్తి), ఇంద్రేష్(పలమనేరు), హేమంత్(చంద్రగిరి), పెనుమూరు అమర్నాథ్‌రెడ్డి(పుంగనూరు), ఈసీ మెంబర్లుగా 23 మందిని ఎంపిక చేశారు.

లీగల్ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా రవీంద్రనాథ్‌రెడ్డి(తిరుపతి), పీ.సుధాకర్‌రెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా మహదేవ్(తిరుపతి), హరిబాబు(జీడీనెల్లూరు), ఉదయభాను(నగరి), కార్యదర్శులుగా బాలాజీ(తిరుపతి), జయచంద్రరెడ్డి(జీడీనెల్లూరు), భాస్కర్‌రెడ్డి(పలమనేరు), సతీష్, సుజాత(సత్యవేడు), తులసీరామ్ (శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా ఏడుగురిని నియమించారు.

మున్సిపల్ విభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.రాధరెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా కే.ఆంజనేయులు(తిరుపతి), వెంకటేష్(నగరి), కార్యదర్శులుగా పీ.సునీత(తిరుపతి), గిరిబాబు(చిత్తూరు), లోకేష్(పలమనేరు), బుబాలన్(నగరి), ఈసీ మెంబర్లుగా నలుగురిని నియమించారు.

ఆర్టీఐ విభాగం

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ప్రభాకర్‌రెడ్డి(తిరుపతి), కృష్ణరెడ్డి(జీడీనెల్లూరు), ట.గంగధర్(నగరి), బీ.సుధాకర్, శ్రీరాములు(చంద్రగిరి), కార్యదర్శులుగా మురళి(తిరుపతి), లోకనాథరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి(జీడీనెల్లూరు), దినేష్(చిత్తూరు), వెంకటరత్నం(పలమనేరు), రాగేష్(నగరి), మురళీకృష్ణ(చంద్రగిరి), ఈసీ మెంబర్లుగా 17 మందిని నియమించారు.

ఎస్టీ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా చంద్రగి నుంచి రత్నమ్మ, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి వై.వెంకటరమణ, జీడీనెల్లూరు నుంచి మార్కొండేయులు, కార్యదర్శులుగా తిరుపతి నుంచి ఎం.నవీన్‌కుమార్, జీడీనెల్లూరు నుంచి చిరంజీవి, పలమనేరు నుంచి చంద్రయ్య, కుప్పం నుంచి చంద్రశేఖర్‌నాయక్, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి జయమ్మ, చిత్తూరు నుంచి రాము, పలమనేరు నుంచి గోవిందు, పుంగనూరు నుంచి బసవరాజు,లోకనాథ్, చంద్రగిరి నుంచి వెంకటరమణనాయక్, చెంచయ్య, సత్యవేడు నుంచి కలివెలయ్య, యెల్లయ్య, వెంకటేశులు, శ్రీకాళహస్తి నుంచి భారతి, మనోహర్, చంద్రను నియమించారు.



డాక్టర్ల విభాగం

ఉపాధ్యక్షులుగా డాక్టర్ జనార్దన్‌రాజు(తిరుపతి), డాక్టర్ శివకుమార్‌రెడ్డి(తిరుపతి), ప్రధాన కార్యదర్శులుగా డాక్టర్ చందన(తిరుపతి), డాక్టర్ పృథ్వీరాజు(జీడీనెల్లూరు), డాక్టర్ రాజేష్ (చంద్రగిరి), డాక్టర్ ప్రదీప్‌కుమార్(తిరుపతి), డాక్టర్ ఢిల్లీప్రసాద్(చిత్తూరు), చంద్రశేఖర్‌రెడ్డి(పలమనేరు), డాక్టర్ రాజేష్‌రెడ్డి(శ్రీకాళహస్తి), డాక్టర్ రాజేష్(సత్యవేడు), డాక్టర్ సురేష్‌రెడ్డి(శ్రీకాళహస్తి), ఈసీ మెంబర్లుగా డాక్టర్ లియఖత్, డాక్టర్ జనార్దన్‌రాజు, డాక్టర్ ధనంజయ్‌రెడ్డి ఉన్నారు.

పంచాయతీరాజ్

జిల్లా ఉపాధ్యక్షులుగా కమలాకర్‌రెడ్డి(పుంగనూరు), రమేష్‌బాబు(చిత్తూరు), ప్రధాన కార్యదర్శులుగా ప్రసాద్‌బాబు(చిత్తూరు), ధనంజయ్‌వర్మ(జీడీనెల్లూరు), సుధాకర్‌రెడ్డి(నగరి), దామోదార్(పుంగనూరు), దుర్వాసులురెడ్డి(పూతలపట్టు), శ్రీరాములుగౌడ్, రంగప్పగౌడ్(కుప్పం), యతీశ్వర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి(చంద్రగిరి), కార్యదర్శులుగా పరంధామరెడ్డి(చంద్రగిరి), సురేంద్రబాబు(చిత్తూరు), మల్లీశ్వరరెడ్డి(పలమనేరు), గోవిందయ్య(జీడీనెల్లూరు), సి.ప్రసాద్‌రాజు(నగరి), నిరంజన్‌కుమార్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి(పుంగనూరు), శంకర్‌రెడ్డి (చంద్రగిరి), 17 మందిని ఈసీ మెంబర్లను నియమించారు.

మైనారిటీ విభాగం

జిల్లా ఉపాధ్యక్షులుగా పుంగనూరుకు చెందిన మస్తాన్‌సయ్యద్, నగరి నుంచి జలభాయ్, తిరుపతి నుంచి చాన్‌బాషా, శ్రీకాళహస్తి నుంచి జి.షేక్‌జుమ్లాషా, ప్రధాన కార్యదర్శులుగా చిత్తూరు నుంచి మహమ్మద్ యాయాజ్ హుస్సేన్, జీడీనెల్లూరు నుంచి తౌకిరీఖాన్, చిత్తూరు నుంచి జైనులాబిద్దీన్, తిరుపతి నుంచి గఫూర్, కార్యదర్శులుగా పుంగనూరు నుంచి మునీర్‌ఖాన్, చిత్తూరు నుంచి సుల్తానాబేగం, పలమనేరు నుంచి షమీర్, జీడీనెల్లూరు నుంచి గాఫోర్, కుప్పం నుంచి ఖలీల్, అబ్దుల్‌లతీష్, చంద్రగిరి నుంచి ఇర్షాద్, తిరుపతి నుంచి సలీంబాషా, ఈసీ మెంబర్లుగా పుంగనూరు నుంచి షేర్‌ఖాన్, మస్తాన్‌వాలి, డీకేం జియా, షేక్‌ఇమ్రాన్, అస్లాం బాషా, ఖలీల్, చిత్తూరు నుంచి ఆరీఫ్, పలమనేరు నుంచి థబ్రేజ్, జీడీనెల్లూరు నుంచి అమీన్, సత్యవేడు నుంచి ఎసక్, ఇస్మాయిల్, శ్రీకాళహస్తి నుంచి షేక్‌బాబు, సయ్యద్‌కరీముల్లా, షేక్ అజీబాషా, తిరుపతి నుంచి మహబూబ్‌బాషా, కుప్పం నుంచి గౌస్‌బేగ్, చంద్రగిరి నుంచి ఖాజాపీర్, రషీద్, వై.రఫీక్‌బాషా, నాగూర్‌బాషాలు ఉన్నారు.

ప్రచార విభాగం

ఉపాధ్యక్షులుగా ఎ.సూరి(పుంగనూరు), ఎస్.నాగేంద్ర(తిరుపతి), సుధాకర్, యోగానందరెడ్డి(చంద్రగిరి), ప్రధాన కార్యదర్శులుగా యశోదమ్మ(జీడీనెల్లూరు), నరసింహమూర్తి(పుంగనూరు), రామచంద్రరెడ్డి(నగరి), మధుసూదన్‌నాయుడు(తిరుపతి), కార్యదర్శులుగా శరన్‌కుమార్(చిత్తూరు), మాకయ్య(పలమనేరు), భువనేశ్వరి(జీడీనెల్లూరు), బాబురెడ్డి(నగరి), కృష్ణవంశీ(తిరుపతి), ఈసీ మెంబర్లు 17 మందిని నియమించారు.

ఎస్సీ సెల్

జిల్లా ఉపాధ్యక్షులుగా పూతలపట్టు నుంచి జయశంకర్, నగరి నుంచి ఆనంద్, కుప్పం నుంచి సుగుణప్ప, ప్రధాన కార్యదర్శులుగా తిరుపతి నుంచి జస్టిన్ అజయ్ రాజ్, బీ.శ్రీనివాసులు, జీడీనెల్లూరు నుంచి శేషాద్రి, చిత్తూరు నుంచి లక్ష్మణస్వామి, నగరి నుంచి ఎస్.సుబ్రమణ్యం, పూతలపట్టు నుంచి దేవరాజులు, చంద్రగిరి నుంచి ఎం.వాసు, పుంగనూరు నుంచి మునిరత్నం, కార్యదర్శులుగా జీడీనెల్లూరు నుంచి మణివణ్ణన్, చిత్తూరు నుంచి రాజేంద్రన్, పలమనేరు నుంచి ఆంజనేయులు, నగరి నుంచి అరుణచలం, పుంగనూరు నుంచి రవికుమార్, కుప్పం నుంచి వెంకటప్ప, సత్యవేడు నుంచి శేఖర్, ఈసీ మెంబర్లుగా తిరుపతి నుంచి టీ.శివకుమార్, టీ.వంశీ, జీడీనెల్లూరు నుంచి మణి, చిత్తూరు నంంచి సురేష్, పలమనేరు నుంచి నాగరాజు, పుంగనూరు నుంచి జయరామ్, సీతాపతి, కుప్పం నుంచి చిన్నతంబి, సత్యవేడు నుంచి రమణయ్య, చంద్రగిరి నుంచి మహదేవ్, సత్యవేడు నుంచి గోవిందం, దేశప్ప, ఈశ్వరయ్య, శ్రీకాళహస్తి నుంచి మహదేవ్, పీ.ఆనందరావు, పూతలపట్టు నుంచి టీ.పరదేశి, చంద్రగిరి నుంచి ఏకాంబరం, సురేష్‌బాబు, రంగయ్య, రామకృష్ణయ్య, దేవేంద్ర, నాగరాజు, సత్యవేడు నుంచి ప్రతాప్ ఉన్నారు.

శ్రీవారి దర్శనానికి 20 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. క్యూ కాంప్లెక్స్‌లో 29 కంపార్ట్‌మెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 76,501 మంది స్వామి వారిని దర్శించుకోగా 29,033 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.39 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 20 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం అవుతోంది. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్‌లో వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. కేటాయించిన సమయాన్ని కంటే ముందు వెళ్లిన భక్తులను క్యూలో అనుమతించరని స్పష్టం చేసింది.

పారిశుద్ధ్యలోపంపై డీపీఓ ఆగ్రహం



పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు ఇస్తున్న డీపీఓ

సాక్షి ఎఫెక్ట్..

రేణిగుంట : పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య లోపంపై గురువారం సాక్షిలో 'చెత్తగించకంటే చిక్కులే' కథనం రావడంతో డీపీఓ సుశీలాదేవి స్పందించారు. గురువారం ఉదయం రేణిగుంట పంచాయతీలోని వీధులను పరిశీలించారు. వార్డులలోని ప్రజలను తడి, పొడి చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.రావడం లేదని స్థానికులు తెలపడంతో పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పారిశుద్ధ్య లోపం రేణిగుంటలో కనబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రభురావు, ఈవో మాధవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సర్పంచ్ నగేషంతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇద్దరికీ కలిపి 250 కుటుంబాలను కేటాయించాలని,ఆ ఇళ్లలో చెత్త సేకరణ వీధుల శుభ్రం వంటి బాధ్యతలు వారికి అప్పగించాలని ఆదేశించారు. మరోసారి పరిశీలనకు వచ్చినప్పుడు ఎక్కడైనా పారిశుద్ధ్య లోపం ఉంటే సంబంధిత పారిశుద్ధ్య కార్మికులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఖాళీ స్థలాలలో చెత్త లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నలుగురు 'ఎర్ర' స్మగ్లర్లు అరెస్ట్

తిరుపతి మంగళం : అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్ అటవీ ప్రాంతంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 22 ఎర్ర చందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను గురువారం తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ జి.బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ మురళీధరరెడ్డి టీమ్ బుధవారం రాత్రి నుంచి సానిపాయ పరిధిలోని వీరబల్లి మీదుగా గడికోట వైపు కూంబింగ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున నాయనూరు ప్రాంతం చేరుకోగా అక్కడ మూడు మోటారు సైకిళ్లు , సమీపంలో కొందరు వ్యక్తులు గుమికూడి కనిపించారని వారిని చుట్టు ముట్టే క్రమంలో పారిపోవడానికి ప్రయత్నించగా నలుగురిని పట్టుకున్నారు. వీరిని అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. పట్టుబడిన వారిని 22 దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించగా డీఎస్పీ శ్రీనివాస రెడ్డి విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హాస్టల్స్ నిర్వహణపై ఆరా



కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

తిరుపతి అర్బన్ : ప్రభుత్వ వసతిగృహాల నిర్వహణపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆరా తీశారు. ఇటీవల నాణ్యతలేని ఆహారం తీసుకోవడంతో శ్రీకాళహస్తిలోని ఓ హాస్టల్ విద్యార్థులు ఆస్పత్రిపాలైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంకటేశ్వర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, పలువురు అధికారులు కలెక్టరేట్ నుంచి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ హాస్టల్‌పై తీసుకుంటున్న చర్యలను సీఎస్‌కు వివరించారు.

సంతకబీర్ అవార్డు గ్రహీతకు కలెక్టర్ అభినందన



అవార్డు గ్రహీత శ్రీనివాసులను అభినందిస్తున్న కలెక్టర్ , ఎమ్మెల్యే

వెంకటగిరి(సైదాపురం) : చేనేత కళల్లో నైపుణ్యం జోడించి మగ్గంపై ఆసక్తికరమైన డిజైన్‌లను నేసిన వెంకటగిరి వాసి లక్కా శ్రీనివాసులు సంతకబీర్ అవార్డు కైవసం చేసుకోవడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగు గంగ అతిథి గృహంలో చేనేత కళాకారుడు లక్కా శ్రీనివాసులను కలెక్టర్ వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శాలువకప్పి అభినందించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరిగిన పోటీల్లో రాష్ట్రంలోనే వెంకటగిరికి చెందిన శ్రీనివాసులు ఎంపిక కావడం వెనుక ఎంతో కఠోర శ్రమ దాగి ఉందని తెలిపారు. వస్త్రంపై రెండు వైపులా ఒకే డిజైనింగ్ ఉండేలా తయారు చేయడం గొప్పవిషయమన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి క్రైమ్ : తిరుపతి-రేణిగుంట రైల్వేస్టేషన్ మధ్య శెట్టిపల్లి వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా, వడ్డేపల్లికి చెందిన సాకలి వీరేష్(27) ఆటోనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. యువకుడు కోరమీనుగుంటలో నివాసం ఉంటున్న లోకేష్ బాబు జేసీబీకి డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో సొంతూరికి వెళ్తున్నానని స్నేహితులకు చెప్పి బుధవారం రాత్రి రూమ్ నుంచి వెళ్లిపోయాడు. అయితే రూమ్ నుంచి వచ్చిన వీరేష్ రైలు కింద పడి మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

గుండె మార్పిడి విజయవంతం

- గుంటూరు నుంచి తిరుపతికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు



గ్రీన్‌ఛానల్ ద్వారా గుండెను తిరుపతి ఆసుపత్రిలోకి తీసుకెళ్తున్న వైద్య బృందం

తిరుపతి తుడా : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గోదావరి జిల్లాకు చెందిన నారాయణరావు(34)కు గుంటూరుకు చెందిన 55 ఏళ్ల వ్యక్తి గుండెను విజయవంతంగా అమర్చిన ఘటన తిరుపతిలోని టీటీడీ పరిధిలో నడుస్తున్న శ్రీపద్మావతి హృదయాలయ ఆస్పత్రిలో గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. గుంటూరుకు చెందిన జ్యోతిభాను (55) రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు రమేష్ హాస్పటల్ వైద్యులు నిర్ధారించారు. ఆ విషయాన్ని వైద్యులు బాధితుడి కుటుంబ సభ్యులకు వివరించడంతో అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. వెంటనే ఆస్పత్రి నిర్వాహకులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో జ్యోతిభాను అవయవాలను తరలించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే నారాయణరావు(34) కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతి శ్రీపద్మావతి హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుండె మార్పిడి శస్త్ర చికిత్స కోసం జీవన్ధాన్ పోర్టల్లో నమోదు చేశారు. ఈ క్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి గుంటూరులోని రమేష్ ఆస్పత్రికి చేరుకొని అక్కడి వైద్యులు, కుటుంబ సభ్యులతో సంప్రదించి జ్యోతిభాను నుంచి గుండె సేకరించి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి గురువారం రేణిగుంట విమానాశ్రయానికి అక్కడ నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా శ్రీపద్మావతి హృదయాలయ ఆస్పత్రికి తీసుకొచ్చి నారాయణరావుకు గుండె మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.

వ్యర్థాల నిర్వహణ పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

తిరుపతి తుడా : తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నిర్వహణ ప్లాంట్లను కేంద్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం, కమిషనర్ మౌర్యతో కలిసి గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా తూకివాకం, రామాపురం చెత్త నిర్వహణ ప్లాంట్లతో పాటు తిరుపతి నుంచి తూకివాకం వరకు మురుగు నీటి సరఫరా అయ్యే భూగర్భ డ్రైనేజీ పైపులైన్ రేణిగుంట మార్గంలో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తూకివాకం వద్ద గల మురుగు నీటిశుద్ధి కేంద్రం, తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పరిశీలించారు. మురుగు నీరు శుద్ధి చేసి ఫ్యాక్టరీలు, పంటలకు సరఫరా చేస్తున్నామని కమిషనర్ వివరించారు. అనంతరం రామాపురం వద్ద గల బయో మైనింగ్ ప్లాంట్‌ను పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్వహణపై కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. కార్యక్రమంలో అమృత్ పథకం సంయుక్త కార్యదర్శి ఇషా కాలియా, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి , మున్సిపల్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆస్తకిని ప్రోత్సహించాలి

వెంకటగిరి రూరల్: విద్యార్థులు ఆసక్తి చూపే రంగాల్లో తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. వెంకటగిరి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో గురువారం ప్రిన్సిపల్ తులసి జ్యోతి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కలెక్టర్ వెంకటేశ్వర్‌తో పాటు జిల్లా అధికారులు టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఐసర్‌లో కేవలం 3 శాతం మంది మాత్రమే తెలుగువారు ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్యను మరింత పెంచే దిశగా తల్లిదండ్రులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులతో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే రామకృష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈఓ కేవీఎస్ కుమార్, సర్వశిక్ష అభియాన్ సీఎంఓ సురేష్, ఏపీసీ గౌరిశంకర్, ఎంపీపీ తనుజారెడ్డి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ రామదాసు గంగాధర్, ఎంఈఓ బాబయ్య, పాఠశాల ప్రిన్సిపల్ తులసిజ్యోతి, తహశీల్దార్ వెంకట నరసింహారావు, ఎంపీడీఓ గుణశేఖర్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.